క్లుప్తంగా

బౌద్ధక్షేత్రాన్ని సందర్శించిన ఎన్నికల అధికారి



మందిరంలో పూజలు చేస్తున్న దశరథ్

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని దక్షిణ భారతదేశంలోకెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం, రామదాసు ధ్యాన మందిరాన్ని పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దశరథ్ కుటుంబ సమేతంగా బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్న ఆయనకు రామదాసు ధ్యాన మందిరంలో పూజారి సౌమిత్రి రమేష్ స్వాగతం పలికి పూజలు చేయించారు. ఆతర్వాత రామదాసు కాలంలో వాడిన బావి, ఆయన కాంస్య విగ్రహాన్ని పరిశీలించారు.

ఉమ్రా యాత్రికులకు దుస్తులు, బ్యాగులు..



బ్యాగు అందజేస్తున్న ట్రావెల్స్ బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది ద్వితీయ ఉమ్రా యాత్ర చేసే యాత్రికులకు బుధవారం తవ్వాఫ్ టూర్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యాన తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియయాలపై హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఫ్తీ అహ్మద్ సాహబ్ ఇషాటి, హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త సూచనల ప్రకారం.. కుట్టులేని దుస్తులు (ఎహరామ్) ధరించాలని కోరుతూ కుట్టులేని దుస్తులు, బ్యాగులు అందజేశారు. అంతేకాక ఉమ్రా యాత్రికుల కోసం దువా చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్రా యాత్రికులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండలం కొత్త లింగాలలో జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ కేక్ కట్ చేయగా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్యతో పాటు మాలోత్ శంకర్, సర్పంచ్ ధరావత్ బాలు, రడబోతు గోపిరెడ్డి, నల్లమోతు వెంకటనర్సయ్య, సీహెచ్.బుచ్చయ్య, భట్టు నాను, కనకపుడి వీరస్వామి, మాలోత్ ప్రేమ్‌కుమార్, మాలోత్ శివ, మోహన్, బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మూడోసారి గెలిస్తే ముప్పే..

నేలకొండపల్లి: బీజేపీ మూడోసారి గెలిస్తే దేశానికి ముప్పు తప్పదని సీపీఎం పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. మండలంలోని అనాసాగారంలో గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణ 50వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కులాలు, మతాల పేరుతో బీజేపీ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ఈ సభలో నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవీ రెడ్డి, బొడ్డు బాబు, సదానందం, లక్ష్మీనారాయణ, ఎడ్ల తిరపయ్య, వేగినాటి వెంకటేశ్వర్లు, జ్యోతి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	22	బచ్చలికూర	2
వంకాయ	22		10
బెండకాయ	50	పాలకూర	3
పచ్చిమిర్చి	48		10
కాకర	30	చుక్కకూర	2
బోడ కాకర	48		10
బీర	40	తోటకూర	2
దొండ	38		10
పొట్లకాయ	38	గోంగూర	2
చిక్కుడు	66		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	18		15
చామగడ్డ	60	పుదీన	1
క్యారెట్	18		15
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

కొత్త ఆశల పండగ..

ఘనంగా ఉగాది సంబరాలు

మండలాల్లో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లు, దేవాలయాలను శోభాయమానంగా అలంకరించేందుకు ప్రజలు తెల్లవారు జామునే లేచి మామిడి తోరణాలు కట్టారు. తలంటు స్నానాలు చేసి, కొత్తబట్టలు ధరించి సమీపంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం పండితులచే చదివించారు. షడ్రుచుల పచ్చడిని అందించారు. భక్తులతో దేవాలయాలన్నీ కిటకిటలాడాయి. రైతులు తమ పశువులను కడిగి రంగులు చల్లి పూజలు చేయడంతో పాటు ఏరువాక ప్రారంభించారు. – సాక్షి నెట్‌వర్క్



నరసింహస్వామి గుట్ట ఆలయంలో భక్తులు



ఖమ్మంఅర్బన్: యూపీహెచ్‌కాలనీలోని శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం వర్తక సంఘం భవనంలో కొత్త దస్త్రాలను ప్రారంభిస్తున్న వ్యాపారులు



ఖమ్మంఅర్బన్: టీడీపీ జిల్లా కార్యాలయంలో వేద పండితుడిని సన్మానిస్తున్న నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ మధుసూదన్, నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: పెన్షనర్స్ భవన్‌లో అర్చకుడిని సన్మానిస్తున్న పెన్షనర్లు



ఖమ్మంరూరల్: పార్టీ కార్యాలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



కూసుమంచి: జీళ్లచెరువు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాగ శ్రవణం



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో..



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ..



తిరుమలాయపాలెం: పాతర్లపాడు లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో..



స్వర్ణభారతి కల్యాణ మండపంలో కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



నర్సింహస్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు



కూసుమంచి: ఎద్దులకు రంగులు పూసి అలంకరించిన రైతులు



పంచాంగం వింటున్న భక్తులు

ప్రజల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలు



కాంగ్రెస్ విధానాలను వివరిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని 21వ డివిజన్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు అన్నారు. పీసీసీ సభ్యుడు, పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్ సూచనల మేరకు బుధవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం మరిచాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని సంక్షేమాన్ని తుంగలో తొక్కాయని పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం, రుణమాఫీ తదితర హామీలు అమల్లో ఘోరంగా విఫలం చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి వంశీ శంకర్, అభి, రాము, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'గజ్జల' ఆశయ సాధనకు కృషి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తిరుమలాయపాలెం: తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీపీఎం నాయకుడు గజ్జల వెంకటయ్య, ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని పిండిప్రోలులో నిర్వహించిన వెంకటయ్య 27వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటయ్య స్మారక స్తూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి పప్పుల ఉపేందర్ మండల కమిటీ సభ్యులు వేగినాటి వెంకట్రావు, చల్లా వెంకటేశ్వర్లు, నిర్మల్ రావు, నవీన్, వెంకన్న, యాదగిరి, కిన్నెర రమేష్, రవి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు దీటుగా వసతి గృహాలు



మాట్లాడుతున్న డీడీ కస్తాల సత్యనారాయణ

ఖమ్మంమయూరిసెంటర్: గురుకులాలకు దీటుగా ఎస్సీ సంక్షేమ వసతి గృహాలను నిర్వహిస్తున్నామని ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఎస్సీ బాలికల ఏ వసతిగృహంలో హాస్టల్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీడీ మాట్లాడుతూ.. గురుకులాలతో పాటు సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు, సౌకర్యాలను ప్రభుత్వం పెంచిందని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రతి సంక్షేమ వసతి గృహంలో కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో హాస్టల్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వసతిగృహాల్లోని సౌకర్యాలు వినియోగించుకుంటూ చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. వసతి గృహ సంక్షేమ అధికారిణి నెల్లూరి విజయ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీలత, ఎస్ఎస్‌పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వరరావు, హెచ్‌డబ్ల్యూఓ ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, ఎం.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

కూసుమంచి: ఈనెల 24న కూసుమంచిలో సీపీఎం ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించే జనచైతన్య యాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి కోరారు. ఈసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, చెరకుపల్లి సీతారాములు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

యాత్ర ఏర్పాట్లు పరిశీలన..

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలపై జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మంలో గురువారం సాయంత్రం గాంధీచౌక్‌లో జనచైతన్య యాత్ర భారీ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సభకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొంటారని తెలిపారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో నాయకులు యర్రా శ్రీనివాసరావు, లింగయ్య, భూక్యా శ్రీనివాసరావు, బండారు యాకయ్య, శ్రీశైలం, కృష్ణ, సాయిలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

నేలకొండపల్లి: ఈ నెల 25న నేలకొండపల్లిలో జరిగే సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి సభకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మందడపు మురళీకృష్ణ, కూచిపూడి శ్రీదేవి, కూరపాటి అప్పారావు, కేవీ చారీ, మన్నె లింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ట్యాంకర్.. 15 వేల మొక్కలు..

సవాల్‌గా మారిన మొక్కల సంరక్షణ

రఘునాథపాలెం: జిల్లా కలెక్టర్ సముదాయం ఉన్న గ్రామ పంచాయతీలో నాటిన మొక్కలను బతికించడం పెద్ద సవాల్‌గా మారింది. పంచాయతీకి చెందిన ఒక్క ట్రాక్టర్ చెత్త తరలింపు పనులతో పాటు ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకొచ్చి సుమారు 15 వేల మొక్కలకు అందించే పనులు అప్పగించారు. దీంతో పంచాయతీలో పల్లె పకృతి వనం, నూతనంగా కలెక్టరేట్ సముదాయంలో బృహత్తర పల్లె పకృతి వనం, రోడ్లు, వెంచర్లు, చెరువు కట్టలు తదితర వాటితో పాటు తాజాగా నిర్మాణం చేసిన ఖమ్మం -వైరా రోడ్డులోని నాలుగు లైన్లు రోడ్డు విస్తరణ డివైడర్లలో నాటిన మొక్కల పెంపక బాధ్యత కూడా తోడు కావడంతో మరింత భారం అయింది. ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమేర ప్రాణం పోసుకున్నా.. పంచాయతీలోని కొద్దిపాటి సిబ్బందిలో



మొక్కలకు నీరు పడుతున్న సిబ్బంది

పారిశుద్ధ్యం, తాగు నీటి పంపులు విడుదల తదితర పనులకు పోగా మిగిలిన ఇద్దరు, ముగ్గురు కార్మికులతో వేల మొక్కలు పర్యవేక్షణ, రక్షించడం పెను సవాల్ మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మొక్కల పెంపకం సక్రమంగా ముందుకు నడిపించేందుకు అదనంగా సిబ్బంది, ట్యాంకర్లు సమకూర్చాలన్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోటమైసమ్మ ఆలయ చైర్మన్‌గా శ్రీనివాసరావు



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ. చిత్రంలో ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండలం కొత్త లింగాలలోని శ్రీశ్రీశ్రీ కోటమైసమ్మ ఆలయ చైర్మన్‌గా జాస్తిపల్లికి చెందిన మల్లెంపాటి శ్రీనివాసరావు వరుసగా రెండోసారి నియమితులయ్యారు. ఈమేరకు చైర్మన్‌తో పాటు నూతన కమిటీ బుధవారం ఆలయంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ సమక్షాన ప్రమాణ స్వీకారం చేసింది. ఖమ్మం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమత, ఈఓ ఎన్.శేషగిరిరావు వారితో ప్రమాణ స్వీకారం చేయించగా.. చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, ఉపసర్పంచ్ ఆర్.వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య, ఆలయ కమిటీ సభ్యులు గుది నాగలక్ష్మి, మండ్రు పుల్లయ్య, రడబోతు గోపిరెడ్డి, బొడ్డు సీతమ్మ, బోడా గణేష్, సిబ్బంది బి.వరప్రసాద్, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్ధంతి సభలను విజయవంతం చేయండి



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు కోరారు. బుధవారం పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేక పోరాట నినాదంతో వర్ధంతి సభలు నిర్వహించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఖమ్మం డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్, నగర కార్యదర్శి కరుణ్, నాయకులు అనిల్, పృథ్వి, విష్ణు, యశ్వంత్, నవీన్, పీవైఎల్ నాయకులు అశోక్, ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి డబ్బులు ఆశించొద్దు..

నేలకొండపల్లి: ప్రజల నుంచి డబ్బులు ఆశించకుండా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పాలేరు శాసన సభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్, పార్టీ కార్యాలయాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాలు పని చేస్తాయని, ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపీపీలు వజ్జా రమ్య, శ్రీనివాస్, ఉమా, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, రైతు సమన్వ సమితి మండల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గండు సతీష్, భూక్యా సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు పంట నష్ట పరిహారంపై ధర్నా

ఖమ్మంమయూరిసెంటర్: అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 11గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరావు, ఆవుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్ష ఎకరాలలో వరి, మొక్కజొన్న, మిర్చి, మామిడి, పామాయిల్, కూరగాయలు వంటి పంటలు నష్టపోయాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సమగ్ర సర్వే చేసి, పంట నష్ట పరిహారం అంచనా కట్టి, తక్షణమే చెల్లించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



మురుగు ఎత్తేవారేరి..?

నగరంలోని డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మురుగు నీరు పారేలా చూడాలి. పలు డివిజన్‌లలో జావన్ల నిర్లక్ష్యంతో కార్మికులు డ్రెయినేజీలను శుభ్రం చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. దీంతో డ్రెయినేజీల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. నగరంలోని రాజేందర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల పక్కన మురుగు కాల్వను శుభ్రం చేయక పోవడంతో మురుగు, ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోయి కంపు కొడుతోంది.

- ఖమ్మంమయూరిసెంటర్



ప్రశ్నించాల్సిన అధికారి : మల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కేఎంసీ
సెల్ నంబర్ : 99591 02617